''అత్యంత ముఖ్యమైన నియమ నిబంధనలు'' (''ఎంఐటిసి'') ఎస్ బ్యాంక్ యొక్క క్రెడిట్ కార్డ్ ప్రొడక్ట్‌లో ఆసక్తి చూపించే సాధారణ ప్రజానీకానికి/ఎస్ బ్యాంక్ యొక్క కస్టమర్లకు/క్రెడిట్ కార్డ్‌ల దరఖాస్తుదారులకు/కార్డ్ సభ్యులకు/అన్ని క్రెడిట్ కార్డ్‌లకు వర్తిస్తాయి. ఎంఐటిసి ఎస్ బ్యాంక్ యొక్క విచక్షణాధికారం మేరకు మరియు ఎప్పటికప్పుడు వర్తించే చట్టాలకు అనుగుణంగా మార్పుకు లోబడి ఉంటాయి మరియు కార్డ్ సభ్యుని ఒప్పందం (''కార్డ్ సభ్యుని ఒప్పందం'') యొక్క నియమ నిబంధనలకు అదనం మరియు వాటితో పాటు చదవాలి. ఎంఐటిసికి మరియు కార్డ్ సభ్యుని ఒప్పందానికి మధ్య ఏదైనా అస్థిరత్వం ఉంటే, కార్డ్ సభ్యుని ఒప్పందం అమలులో ఉంటుంది, ఈ కింద ఇతరత్రా తెలియజేస్తే తప్ప.

ఇక్కడ ఇవ్వబడిన, కానీ నిర్వచించబడని క్యాపిటలైజ్డ్ నిబంధనలన్నిటికీ, కార్డ్ సభ్యుని ఒప్పందం కింద ఇవ్వబడిన అర్థం ఉంది.

## 1. ఫీజు మరియు చార్జీలు

### ఎ. వార్షిక సభ్యత్వ ఫీజు

వార్షిక వార్షిక సభ్యత్వ ఫీజు ప్రాథమిక మరియు యాడ్-ఆన్ క్రెడిట్ కార్డ్(ల)పై వర్తిస్తుంది. కార్డుసభ్యుడు పొందిన ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ని బట్టి ఈ ఫీజు మారిపోవచ్చు. క్రెడిట్ కార్డ్‌కు దరఖాస్తు చేసుకున్న సమయంలో కార్డ్ సభ్యునికి ఇది తెలియజేయబడుతుంది. వర్తించినట్లుగా ఏదైనా యాడ్-ఆన్ కార్డ్ సభ్యులకు విధించే ఫీజుతో సహా ఈ ఫీజును, కార్డ్ జారీ/ నవీకరణ సమయంలో కార్డ్ సభ్యుని యొక్క క్రెడిట్ కార్డ్ అకౌంట్‌కి బిల్లు వేయబడుతుంది మరియు ఇది బిల్లు చేయబడిన నెలలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లో ఇది ప్రతిబింబిస్తుంది. క్రెడిట్ కార్డును ముగిస్తే ఫీజు వాపసు వర్తించదు.

### బి. క్యాష్ అడ్వాన్స్ ఫీజు

భారతదేశం లేదా విదేశంలోని ఎటిఎంల నుంచి ఎల్లవేళలా నగదు తీసుకునేందుకు కార్డ్ సభ్యుడు క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించవచ్చు. విత్‌డ్రా చేసుకున్న సొమ్ముపై 2.5% లావాదేవీ ఫీజు (కనీసం ₹300) విధించబడుతుంది మరియు తదుపరి నెల స్టేట్‌మెంట్‌లో కార్డ్ సభ్యునికి బిల్లువేయబడుతుంది. ఎస్ బ్యాంక్ యొక్క విశేషాధికారం మేరకు లావాదేవీ ఫీజు మార్పుకు లోబడి ఉంటుంది. విత్‌డ్రా చేసుకున్న తేదీ నుంచి సంపూర్ణంగా డబ్బు చెల్లించే తేదీ వరకు రివాల్వింగ్ క్రెడిట్‌పై విధించే చార్జీకి సమానమైన ఫైనాన్స్ చార్జీ కూడా నగదు అడ్వాన్స్ లావాదేవీలన్నిటికీ విధించడం జరుగుతుంది. వర్తించే ఫైనాన్స్ చార్జీ ఎస్ బ్యాంక్ యొక్క విశేషాధికారం మేరకు మార్పుకు లోబడి ఉంటుంది.

### సి. ఇతర చార్జీలు

- కార్డ్ సభ్యునికి ఎస్ బ్యాంక్ అందించిన నిర్దిష్ట సేవలకు లేదా కార్డ్ అకౌంట్ విషయంలో కార్డ్ సభ్యుడు చేసిన డిఫాల్ట్‌లకు ఎప్పటికప్పుడు వర్తించినట్లుగా ఫీజు మరియు చార్జీలను కార్డ్ సభ్యుడు చెల్లించవలెను.
- బకాయివున్న కనీస మొత్తాన్ని గడువు తేదీ లోపు చెల్లించకపోతే ఆలస్యంగా చెల్లింపు చార్జీలు విధించబడతాయి. ఆలస్య చెల్లింపు చార్జీల భారం మోయకుండా ఉండాలంటే, గడువు తేదీన లేదా ఆ లోపు డబ్బును ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అకౌంట్‌లో క్రెడిట్ కావలసిన అవసరం ఉంది. ఆలస్య చెల్లింపు చార్జీలు ఈ కింది విధంగా వర్తిస్తాయి:

| స్టేట్‌మెంట్ బ్యాలెన్స్ | ఆలస్య చెల్లింపు చార్జీలు |
|---|---|
| ₹100/ - కంటే తక్కువ | లేవు |
| ₹100/- నుంచి ₹500/- | ₹100/- |
| ₹501 నుంచి ₹5,000 | ₹400/- |
| ₹5,001 నుంచి ₹20,000/- | ₹500/- |
| ₹20,000 మరియు అంతకుమించి | ₹700/- |

- గూడ్స్ ఆ్యండ్ సర్వీస్ ట్యాక్స్‌తో (జిఎస్‌టి) సహా వర్తించే పరోక్ష చార్జీలను అన్ని రకాల ఫీజులు మరియు చార్జీలు మరియు అమలులో ఉన్న పరోక్ష పన్నుల ప్రకారం పన్ను చెల్లించవలసిన ఏదైనా ఇతర మొత్తంపై విధించడం జరుగుతుంది. (1 జులై 2017 నుంచి గూడ్స్ ఆ్యండ్ సర్వీస్ ట్యాక్స్ (జిఎస్‌టి) వర్తింపజేయడం జరుగుతోంది).
- ఎప్పటికప్పుడు ఏదైనా ఫీజు లేదా చార్జీలను మార్చడానికి లేదా సముచితమని తాను భావించిన ఏదైనా కొత్త ఫీజు లేదా చార్జీలను ప్రవేశపెట్టడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది. కనీసం 30 రోజుల ముందుగా ఇచ్చిన నోటీసు గడువు ముగిసిన తరువాత ఇలాంటి చార్జీలను అమలుచేయడం జరుగుతుంది.

### డి. వడ్డీ లేని వ్యవధి

నిర్దిష్ట క్రెడిట్ కార్డ్‌పై వర్తించే షెడ్యూలుకు లోబడి 50 రోజుల వరకు కార్డ్ సభ్యుడు వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధిని పొందవచ్చు (ఇక్కడ అనుబంధంగా ఇవ్వబడిన చార్జీల షెడ్యూలును చదవండి). అయితే, గడువు తేదీ లోపు క్రితం నెల స్టేట్‌మెంట్ బ్యాలెన్స్‌ని సంపూర్ణంగా చెల్లించకపోతే వడ్డీ రహిత వ్యవధి వర్తించదు. అలాగే కార్డ్ సభ్యుడు ఎటిఎం నుంచి నగదు విత్‌డ్రా చేసుకున్నా కూడా ఇది వర్తించదు.

వడ్డీ లేని క్రెడిట్ వ్యవధి లెక్కింపు కోసం సోదాహరణ ఉదాహరణ:

క్రెడిట్ కార్డ్‌కు చెల్లింపు గడువు తేదీ 25 మే అని, మరియు క్రితం నెల బకాయిలన్నిటినీ సంపూర్ణంగా చెల్లించారని అనుకుందాం, గ్రేస్ పీరియడ్ ఇలా ఉంటుంది:

1. ఏప్రిల్ 6వ తేదీన చేసిన కొనుగోలుకు, వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధి ఏప్రిల్ 6 నుంచి 25 మే = 50 రోజులు.
2. ఏప్రిల్ 17వ తేదీన చేసిన కొనుగోలుకు, వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధి ఏప్రిల్ 17 నుంచి 25 మే = 39 రోజులు.

**2. పరిమితులు**

- ఎస్ బ్యాంక్ తన విశేషాధికారం మేరకు కార్డ్ సభ్యుని యొక్క క్రెడిట్ అరువును మరియు ఉపసంహరణ పరిమితిని నిర్ధారిస్తుంది (యాడ్-ఆన్ కార్డ్ సభ్యులు ప్రాథమిక కార్డ్ సభ్యుని మాదిరిగా అదే పరిమితిని పంచుకుంటారు). క్రెడిట్ పరిమితి అనేది గరిష్ట మొత్తం, ఏ సమయంలోనైనా క్రెడిట్ కార్డ్ అకౌంట్‌పై ఇది అవుట్‌స్టాండింగ్‌గా ఉండొచ్చు. ఈ పరిమితులు కార్డ్ డెలివరి సమయంలో మరియు నెలవారి స్టేట్‌మెంట్‌ల ద్వారా కార్డ్ సభ్యునికి తెలియజేయబడతాయి. స్టేట్‌మెంట్ తయారీ సమయంలో లభించే అరువు పరిమితి నెలవారి స్టేట్‌మెంట్‌లో భాగంగా కూడా ఇవ్వబడుతుంది. నగదు అడ్వాన్స్ పరిమితి అనేది కార్డ్ సభ్యుడు తన క్రెడిట్ కార్డ్ అకౌంట్‌లో ఉపయోగించగల, ఎస్ బ్యాంక్ నిర్వచించిన లేదా ప్రిస్క్రయిబ్ చేసిన విధంగా గరిష్ట నగదు మొత్తం లేదా నగదుకు సమానం. నగదు పరిమితి అనేది కార్డ్ సభ్యుని యొక్క క్రెడిట్ పరిమితిలో భాగంగా ఉంటుంది. వర్తించే నగదు అడ్వాన్స్ పరిమితిని తెలుసుకునేందుకు దయచేసి చార్జీల షెడ్యూలును చూడండి.
- సేవా దృక్పథంగా, కార్డుసభ్యుడు క్రెడిట్ పరిమితికి మించి ప్రయత్నించిన కొన్ని లావాదేవీలను ఎస్ బ్యాంక్ ఆమోదించవచ్చు. అయితే, ఓవర్‌లిమిట్ మొత్తంలో 2.5% లేదా ₹500 (ఏది ఎక్కువైతే అది) ఓవర్ లిమిట్ చార్జ్ క్రెడిట్ కార్డ్ అకౌంట్‌కి విధించబడుతుంది.
- ఎస్ బ్యాంక్ కార్డ్ సభ్యుని యొక్క క్రెడిట్ కార్డ్ అకౌంట్ ఎప్పటికప్పుడు సమీక్షించబడుతుంది. ఎస్ బ్యాంక్ తన విశేషాధికారం మేరకు అంతర్గత ప్రమాణికత ఆధారంగా కార్డ్ సభ్యుని యొక్క అరువు పరిమితిని తగ్గించవచ్చు. దీనికి గల కారణంతో సహా ఈ విషయాన్ని ఎస్ఎంఎస్/ఈమెయిల్ ద్వారా కార్డ్ సభ్యునికి బ్యాంకు తెలియజేసి రాతపూర్వకంగా ధృవీకరిస్తుంది.
- అరువు పరిమితిని పెంచుకోవాలని కార్డ్ సభ్యుడు కోరుకుంటే రాతపూర్వకంగా ఎస్ బ్యాంక్‌కి తెలియజేయవచ్చు మరియు కార్డ్ సభ్యుని యొక్క ఆదాయాన్ని ప్రకటిస్తూ ఆర్థిక డాక్యుమెంట్లు ఇవ్వవచ్చు. ఎస్ బ్యాంక్ తన విశేషాధికారం మేరకు మరియు ఇవ్వబడిన కొత్త డాక్యుమెంట్లపై ఆధారపడి, కార్డుసభ్యుని యొక్క క్రెడిట్ పరిమితిని పెంచవచ్చు.
- క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగిస్తే ఎప్పటికప్పుడు తనకు మంజూరుచేసిన అరువు పరిమితులను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది.

**3. ఫైనాన్స్ చార్జీలు**

- ఒకవేళ కార్డ్ సభ్యుడు తన బ్యాలెన్స్‌ని సంపూర్ణంగా చెల్లించకపోవడాన్ని ఎంచుకుంటే లావాదేవీ తేదీ నుంచి లావాదేవీలన్నిటిపై, మరియు కార్డ్ సభ్యుడు తీసుకున్న నగదు అడ్వాన్స్‌లను తిరిగిచెల్లించేంత వరకు వాటన్నిటిపై నెలవారి శాతం రేటుకు ఫైనాన్స్ చార్జీలు చెల్లించాలి. ఫైనాన్స్ చార్జీలను చెల్లించవలసి ఉంటే, కార్డ్‌పై అవుట్‌స్టాండింగ్‌ని సంపూర్ణంగా చెల్లించేంత వరకు కార్డ్ సభ్యుని అకౌంట్‌కి డెబిట్ చేయబడతాయి.
- నగదు అడ్వాన్స్‌లపై ఫైనాన్స్ చార్జీలు లావాదేవీ తేదీ నుంచి పూర్తిగా చెల్లించేంత వరకు వర్తిస్తాయి.
- కార్డ్ సభ్యుడు ఏదైనా అవుట్‌స్టాండింగ్ మొత్తాన్ని క్యారీ ఫార్వార్డ్ చేస్తే లేదా నగదు అడ్వాన్స్‌ని ఉపయోగించుకుంటే, రోజువారి సగటు బ్యాలెన్స్ పద్ధతిని లెక్కకట్టబడిన ఫైనాన్స్ చార్జీ, క్యారీ ఫార్వార్డ్ బ్యాలెన్స్‌లకు మరియు తాజా బిల్లింగులకు, పూర్వ అవుట్‌స్టాండింగ్ మొత్తాలను సంపూర్ణంగా చెల్లించే సమయం వరకు వర్తిస్తుంది.
- ఫైనాన్స్ చార్జీలు మరియు ఇతర చార్జీలు ఎస్ బ్యాంక్ యొక్క విచక్షణాధికారం మేరకు మార్పుకు లోబడి ఉంటాయి.

| తేదీ | లావాదేవీ | మొత్తం |
|---|---|---|
| 2వ జూన్ | అపరెల్ కొనుగోలు | ₹5000 |
| 14 జూన్ | గ్రోసరీ కొనుగోలు | ₹1000 |
| 20 జూన్ | స్టేట్‌మెంట్ తేదీ | బకాయివున్న మొత్తం సొమ్ము= ₹6000 బకాయివున్న కనీస మొత్తం= ₹300 |
| 10 జులై | కార్డ్ అకౌంట్‌పై చెల్లింపు నగదులోకి మారిన తేదీ | ₹1000 (క్రెడిట్) |
| 14 జులై | గ్రోసరీల కొనుగోలు | ₹1000 |
| 20 జులై | స్టేట్‌మెంట్ తేదీ | బకాయివున్న మొత్తం సొమ్ము= ₹6296.59 బకాయివున్న కనీస మొత్తం= ₹314.8 |

**రివాల్వింగ్ క్రెడిట్‌పై ఫైనాన్స్ చార్జీల లెక్కింపును అర్థంచేసుకునేందుకు దయచేసి ఈ కింది ఉదాహరణను చూడండి.**

కార్డ్ సభ్యుడు పూర్వ బకాయిలన్నిటినీ సంపూర్ణంగా చెల్లించారని మరియు అతని/ఆమె యొక్క ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అకౌంట్‌లో చెల్లించవలసివున్న సొమ్ము ఏదీ లేదని అనుకోవడమైనది. కార్డ్ సభ్యుని స్టేట్‌మెంట్ తేదీ ప్రతి నెలా 20వ తేదీ. కార్డ్ సభ్యుడు తన కార్డ్ అకౌంట్‌పై చేసిన లావాదేవీల జాబితా ఈ కింద ఇవ్వబడింది.

ఎ) జులై 20వ తేదీ గల స్టేట్‌మెంట్‌పై, కార్డ్ సభ్యులు చెల్లించవలసిన మొత్తం సొమ్ములో భాగంగా ఈ కిందివి ప్రతిబింబిస్తాయి:

వడ్డీ లెక్కింపు = (అవుట్‌స్టాండింగ్ మొత్తం x నెలకు 2.75% x 12 నెలల్కు రోజుల సంఖ్య)/365

నెలకు 2.75% చొప్పున జూన్ 2 నుంచి జులై 9వ తేదీ వరకు ₹5000పై వడ్డీ (38 రోజులకు)= ₹171.78

నెలకు 2.75% చొప్పున జూన్ 14 నుంచి జులై 9వ తేదీ వరకు ₹1000పై వడ్డీ (అంటే 26 రోజులకు)= ₹23.51

నెలకు 2.75% చొప్పన జులై 10 నుంచి జులై 20వ తేదీ వరకు ₹5000పై వడ్డీ (అంటే 11 రోజులకు)= ₹49.73

నెలకు 2.75% చొప్పన జులై 14 నుంచి జులై 20వ తేదీ వరకు ₹1000పై (తాజాగా ఖర్చుపెట్టినది) వడ్డీ = ₹6.33

మొత్తం వడ్డీ ₹251.35

బి) వడ్డీ సొమ్ముపై 18% గూడ్స్ అ్యాండ్ సర్వీస్ ట్యాక్స్ (జిఎస్టి) = ₹45.24

సి) చెల్లించవలసివున్న అసలు మొత్తం= ₹6000 (₹1000 తాజాగా ఖర్చుపెట్టినది + గత నెల బిల్లింగ్ వ్యవధి నుంచి చెల్లించవలసివున్న బ్యాలెన్స్ ₹5000)

కాబట్టి బకాయివున్న మొత్తం సొమ్ము= (ఎ) + (బి) + (సి)= ₹6296.59

**4. బిల్లింగ్**

▪ గత స్టేట్‌మెంట్ నుంచి కార్డ్ అకౌంట్‌కి క్రెడిట్ అయిన చెల్లింపులు మరియు డెబిట్ చేయబడిన లావాదేవీలను చూపిస్తూ కార్డు సభ్యునికి ఎస్ బ్యాంక్ ప్రతీ నెలా స్టేట్‌మెంట్ పంపుతుంది. ఎస్ బ్యాంక్ వద్ద నమోదు అయివున్న మెయిలింగ్ చిరునామా/ఈమెయిల్ చిరునామాకు, ముందుగా నిర్ణయించిన తేదీన ప్రతి నెలా కార్డ్ అకౌంట్‌లో జరిగిన లావాదేవీల స్టేట్‌మెంట్‌ని ఎస్ బ్యాంక్ మెయిల్/ఈమెయిల్ చేస్తుంది. అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ కనుక ₹100/- కంటే తక్కువగా ఉంటే మరియు గత స్టేట్‌మెంట్ నుంచి లావాదేవీ పెండింగ్ బిల్లింగ్ లేకపోతే, స్టేట్‌మెంట్ జారీచేయబడదు.

▪ కార్డ్ సభ్యునికి రివాల్వింగ్ క్రెడిట్ సదుపాయాన్ని ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అందిస్తుంది. బకాయివున్న కనీస మొత్తం (ఎంఎడి), బకాయివున్న మొత్తం సొమ్ము లేదా క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నట్లుగా ఎంఎడికి మించి బకాయివున్న మొత్తం సొమ్ములో కొంత మొత్తాన్ని మాత్రమే చెల్లించడాన్ని కార్డ్ సభ్యుడు ఎంచుకోవచ్చు. మిగతా అవుట్‌స్టాండింగ్‌ని తదుపరి స్టేట్‌మెంట్‌లకు క్యారీ ఫార్వార్డ్ చేయవచ్చు. ఇలాంటి మొత్తాన్ని గడువు తేదీ లోపు చెల్లించాలి. ఆలస్య చెల్లింపు చార్జీల భారంపడకుండా ఉండాలంటే చెల్లింపు గడువు తేదీ లోపు డబ్బును ఎస్ బ్యాంక్ కార్డ్ అకౌంట్‌కి క్రెడిట్ చేయాలి. చెల్లింపు గడువు తేదీ లోపు కార్డ్ అకౌంట్‌లో చెల్లింపు ప్రతిబింబించేందుకు వీలుగా చెల్లింపు గడువు తేదీకి చాలా ముందుగానే లోకల్ చెక్కులు ఇవ్వవలసిందిగా కార్డ్ సభ్యునికి సలహా ఇవ్వడమైనది.

▪ ప్రస్తుతం బకాయివున్న కనీస మొత్తాన్ని బ్యాలెన్స్ అవుట్‌స్టాండింగ్‌లో 5%గా లేదా ₹100గా (ఏది ఎక్కువైతే అది) లెక్కకట్టబడింది, దీనికి వర్తించే పన్నులు మరియు ఇఎంఐ (ఇఎంఐ ఆధారిత ప్రొడక్ట్‌లు అయితేనే) కలపబడ్డాయి. క్రితం స్టేట్‌మెంట్‌లో ఏదైనా చెల్లించని కనీస బకాయి సొమ్ము కార్డ్ సభ్యుని యొక్క క్రెడిట్ పరిమితికి మించిన అవుట్‌స్టాండింగ్‌కి అదనగా కార్డ్ సభ్యుని యొక్క ప్రస్తుతం బకాయివున్న కనీస మొత్తానికి కలపబడుతుంది.

▪ క్రెడిట్ కార్డ్ అవుట్‌స్టాండింగ్ కింద చేసిన చెల్లింపులు తదుపరి స్టేట్‌మెంట్లలో ధృవీకరించబడతాయి.

▪ కార్డ్ సభ్యుని యొక్క కార్డ్ అవుట్‌స్టాండింగ్‌పై అందిన చెల్లింపులు సర్వీసు ట్యాక్స్, వడ్డీ చార్జీలు, సర్వీసు చార్జీలు మరియు ఫీజు (సభ్యత్వ ఫీజుతో సహా), గత సైకిల్ మరియు ప్రస్తుత సైకిల్ కొనుగోళ్ళ నుంచి అసలు బ్యాలెన్స్ కింద సర్దుబాటు చేయబడతాయి.

▪ కార్డ్ అకౌంట్ కింద చేసిన చెల్లింపులు ఈ కింది మార్గాల్లో వేటిల్లోనైనా చేయబడతాయి:

⇨ ఒకవేళ కార్డ్ సభ్యునికి ఎస్ బ్యాంక్ అకౌంట్ ఉంటే, అతను/ఆమె నెట్‌బ్యాంకింగ్ ద్వారా మరియు/లేదా ఎస్ బ్యాంక్ ఎటిఎంల ద్వారా చెల్లించవచ్చు. ఇలాంటి కార్డ్ సభ్యులు స్థాయి సూచనల సదుపాయం కూడా ఎంచుకోవచ్చు, ఇలాంటప్పుడు కార్డ్ సభ్యుని యొక్క ఎస్ బ్యాంక్ అకౌంట్ నుంచి కార్డ్ సభ్యుని యొక్క కార్డ్ అకౌంట్‌కి గడువు తేదీన ఆటోమేటిక్‌గా ఫండ్స్ బదిలీచేయబడతాయి.

⇨ కార్డ్ సభ్యుడు మరొక బ్యాంక్ అకౌంట్ నుంచి **(ఐఎఫ్ఎస్‌సి కోడ్ వైఇఎస్‌బి0సిఎంఎస్ఎన్ఒసి ఉపయోగించండి)** ఎన్ఇఎఫ్‌టి ఫండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో లేదా మరొక బ్యాంక్ యొక్క నెట్‌బ్యాంకింగ్ సదుపాయాన్ని ఉపయోగించి బిల్ డెస్క్ సదుపాయం ద్వారా డబ్బు చెల్లించవచ్చు.

⇨ ఎస్ బ్యాంక్ బ్రాంచిలు మరియు ఎటిఎంల్లో పెట్టిన ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ డ్రాప్ బాక్స్‌ల్లో వేటిల్లోనైనా పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్‌ని (చెక్కు లేదా డ్రాఫ్ట్) వదిలేయడం ద్వారా కూడా కార్డ్ సభ్యుడు డబ్బు చెల్లించవచ్చు. చెక్కు/డ్రాఫ్ట్‌ని ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు నంబర్ **XXXX XXXX XXXX XXXX**కి చెల్లించేలా తీయాలి.

⇨ ఎస్ బ్యాంక్ బ్రాంచిల్లో నగదు చెల్లింపుల ద్వారా కూడా కార్డ్ సభ్యుడు డబ్బు చెల్లించవచ్చు. క్రెడిట్ కార్డ్ అకౌంట్‌లో నగదు చెల్లింపులకు వర్తించే చార్జీ కోసం దయచేసి చార్జీల షెడ్యూలు చూడండి.

▪ కార్డ్ సభ్యుని కమ్యూనికేషన్ చిరునామా/ఈమెయిల్ చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే, కార్డుసభ్యుడు సకాలంలో క్రమంతప్పకుండా స్టేట్‌మెంట్లు పొందేలా చూసేందుకు వెంటనే ఎస్ బ్యాంక్‌ని సంప్రదించవలసిందిగా మరియు అప్‌డేట్ చేయవలసిందిగా కార్డ్ సభ్యునికి సలహా ఇవ్వబడుతోంది.

▪ స్టేట్‌మెంట్/బిల్లింగ్ వివాదాలు: స్టేట్‌మెంట్‌లో ఏవైనా తేడాలు ఉంటే స్టేట్‌మెంట్ తేదీ నుంచి 60 రోజుల లోపు కార్డ్ సభ్యుడు రాతపూర్వకంగా ఎస్ బ్యాంక్‌కు తెలియజేయకపోతే స్టేట్‌మెంట్‌లోని విషయాలన్నీ కరెక్టు అని మరియు అంగీకరించారని భావించడం జరుగుతుంది. ఇలాంటి సమాచారం అందిన మీదట, పరిశోధన పూర్తయ్యేంత వరకు తాత్కాలిక ప్రాతిపదికన చార్జీని ఎస్ బ్యాంక్ రివర్స్ చేయవచ్చు. తదుపరి పరిశోధనలు పూర్తయిన మీదట, ఇలాంటి చార్జీలను కార్డ్ సభ్యుని అకౌంట్‌కి చార్జ్ చేయబడతాయి, సంబంధిత రిట్రీవల్ అభ్యర్థనల చార్జీలతో పాటు తదుపరి స్టేట్‌మెంట్‌లో చార్జీలు రీయిన్‌స్టేట్ చేయబడతాయి.

▪ ప్రతి నెలా కనీస మొత్తం మాత్రమే చెల్లించడం వల్ల చెల్లింపు వ్యవధి పెరిగిపోతుందని, దీనివల్ల మీ అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్‌పై వడ్డీ చెల్లించవలసి ఉంటుందని దయచేసి గమనించండి.

▪ బిల్లింగ్ మరియు స్టేట్‌మెంట్ వివాదాలకు సంబంధించిన ఏవైనా విచారణలు చేసేందుకు కార్డ్ సభ్యుడు ఎస్ బ్యాక్ క్రెడిట్ కార్డ్‌లను సంప్రదించవచ్చు.

⇨24X7 ఎస్ టచ్ కస్టమర్ కేర్ నంబర్: 1800 103 6000/022-49350000

⇨మెయిల్ ద్వారా- ఎస్ బ్యాంక్ లిమిటెడ్, ఒన్ ఇండియా బుల్స్ పార్క్, నం. 14, 3వ మెయిన్ రోడ్డు, అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్, చెన్నై-600058

⇨మెయిల్ ద్వారా yesfirstcc@yesbank.in

**5. డిఫాల్ట్ మరియు పరిస్థితులు**

డబ్బు చెల్లించవలసిన గడువు తేదీ లోపు కనీసం కనీస బకాయి మొత్తాన్ని కార్డ్ సభ్యుడు చెల్లించకపోతే, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అధీకృతం ఇచ్చిన క్రెడిట్ బ్యూరోలకు నెలవారీగా సమర్పించే వాటిల్లో 'ఓవర్‌డ్యూ'గా అకౌంట్‌ని రిపోర్టుచేయడం జరుగుతుంది. కనీసం కనీస బకాయి సొమ్మును చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ సర్వీసులకు విఘాతం కలగవచ్చు. బకాయిలు చెల్లించవలసిందిగా కార్డ్ సభ్యునికి తదుపరి స్టేట్‌మెంట్లలో గుర్తుచేయబడుతుంది. కార్డ్ సభ్యుడు కనుక కావలసిన చెల్లింపులు చేస్తే, క్రెడిట్ బ్యూరోకు పంపే తదుపరి రిఫ్రెష్‌లో 'కరెంట్'గా అతని/ఆమె రికార్డ్ అప్‌డేట్ చేయబడుతుంది.

ఒకవేళ డిఫాల్ట్ అయితే, కార్డ్ అకౌంట్‌లో ఉన్న ఏదైనా అవుట్‌స్టాండింగ్‌ని సెటిల్ చేసేందుకు ఎప్పటికప్పుడు కార్డ్ సభ్యునికి తగిన కమ్యూనికేషన్ చానల్స్ ద్వారా రిమైండర్లు పంపడం జరుగుతుంది మరియు/లేదా గుర్తుచేసేందుకు, అనుసరణ చేసేందుకు మరియు బకాయిలు వసూలు చేసేందుకు తృతీయ పక్షాల సేవలను వినియోగించుకోవడం జరుగుతుంది. ఇలా నియమించబడిన తృతీయ పక్షం ఏదైనా, అప్పు వసూళ్ళ ప్రవర్తన నియమావళికి సంపూర్ణంగా కట్టుబడుతుంది.

**6. ధారణాధికారం**

ఎస్ బ్యాంక్‌కి ఏ సమయంలోనైనా మరియు నోటీసు ఇవ్వకుండానే, కార్డ్ సభ్యునికి మరియు/లేదా యాడ్-ఆన్ కార్డ్ సభ్యునికి చెందిన ఎస్ బ్యాంక్ లోని అకౌంట్/కస్టడీలోని మొత్తాలన్నిటిపై ధారణ మరియు విడిపించుకునే అధికారం ఉంటుంది, ఎస్ బ్యాంక్ డిమాండ్ చేస్తే, కార్డ్ అకౌంట్‌లో గల బ్యాలెన్స్ మొత్తం నిర్ణీత సమయం లోపు తిరిగిచెల్లించబడుతుంది.

**7. కార్డ్ సభ్యత్వం టెర్మినేషన్/రెవొకేషన్**

▪కార్డ్‌ను వికర్ణంగా కనీసం 4 ముక్కలుగా విరగొట్టడంతో పాటు ఈ కింది చిరునామాకు ఎస్ బ్యాంక్‌కి రాయడం ద్వారా ఏ సమయంలోనైనా కార్డ్ సభ్యుడు కార్డ్ సభ్యత్వాన్ని రద్దుచేసుకోవచ్చు:

▪**ఎస్ బ్యాంక్ లిమిటెడ్, ఒన్ ఇండియా బుల్స్ పార్క్, నం. 14, 3వ మెయిన్ రోడ్డు, అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్, చెన్నై-600058.** రాతపూర్వక అభ్యర్థన మేరకు యాడ్-ఆన్ కార్డ్‌లతో సహా కార్డ్‌లన్నీ రద్దుచేయబడతాయి. విరగ్గొట్టిన కార్డ్‌లు అందిన తరువాత మాత్రమే మరియు కార్డ్ అకౌంట్‌పై చెల్లించవలసిన సొమ్ము మొత్తాన్ని చెల్లించిన మీదట మాత్రమే రద్దుచేయబడుతుంది. వార్షిక, జాయినింగ్ లేదా రెన్యువల్ ఫీజు దామాషా ప్రాతిపదికన వాపసు ఇవ్వబడదు.

▪క్రెడిట్ కార్డ్ ఉపయోగించడానికి సంబంధించి ఏవైనా అసాధారణ మరియు అసామాన్య లావాదేవీలను ఎస్ బ్యాంక్ గమనిస్తే, కార్డ్ లావాదేవీ చెల్లుబాటును నిర్ధారించుకునేందుకు, తన వద్ద రిజిస్టర్ అయిన కార్డుసభ్యుని యొక్క ఫోన్ నంబర్‌లో కార్డ్ సభ్యుడిని సంప్రదించేందుకు ఎస్ బ్యాంక్ ప్రయత్నిస్తుంది.

▪కార్డ్ సభ్యుడిని సంప్రదించడంలో ఎస్ బ్యాక్ విఫలమైతే, కార్డ్ సభ్యుని ప్రయోజనాల దృష్ట్యా మరియు/లేదా సెక్యూరిటీ కారణాల రీత్యా క్రెడిట్ కార్డ్ వాడకాన్ని రద్దుచేయాలని/పరిమితం చేయాలని ఎస్ బ్యాంక్ సహేతుకంగా నమ్మితే ఇకపై నోటీసు ఇవ్వకుండానే ఈ పనిచేయవచ్చు.

▪బకాయివున్న సొమ్ము చెల్లించడంలో కార్డ్ సభ్యుడు విఫలమైతే లేదా పెంచబడిన క్రెడిట్ పరిమితిని మించితే క్రెడిట్ కార్డ్‌పై గల సదుపాయాన్ని ఎస్ బ్యాంక్ సస్పెండ్ చేయవచ్చు. కార్డ్ సభ్యుని ఒప్పందం ముగిసిన తరువాత లేదా కార్డ్ అకౌంట్ సస్పెండ్ చేయబడితే క్రెడిట్ కార్డును తప్పకుండా ఉపయోగించకూడదు. ఇలాంటి సందర్భంలో, క్రెడిట్ కార్డ్ అకౌంట్‌పై గల అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ మొత్తాన్ని వెంటనే కార్డుసభ్యుడు తప్పకుండా (ఏదైనా డిఫాల్టకి లేదా చట్ట ప్రకారం అవసరమైన ఇతర నోటీసుకు లోబడి) ఎస్ బ్యాంక్‌కు చెల్లించాలి. క్రెడిట్ కార్డ్ అకౌంట్‌కి ఇంతవరకు చార్జ్ చేయని ఇతర మొత్తాలు మరియు లావాదేవీలన్నిటితో సహా కార్డ్ సభ్యుని ఒప్పందం కింద ఎస్ బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలన్నీ వీటిల్లో ఉంటాయి. బకాయివున్న ఇలాంటి మొత్తాలన్నిటినీ కార్డ్ సభ్యుడు సంపూర్ణంగా చెల్లించేంత వరకు క్రెడిట్ కార్డ్ ముగించబడినట్లుగా పరిగణించబడదు.

▪కార్డ్ సభ్యుని మరణం లేదా అశక్తుడుగా మారితే, కార్డ్ సభ్యునికి మరియు ఎవరైనా యాడ్-ఆన్ కార్డ్ సభ్యులకు జారీచేసిన క్రెడిట్ కార్డ్ ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది. ఏదైనా ప్రభుత్వ/రెగ్యులేటరి బాడీ నుంచి అందిన సూచనల మేరకు కూడా క్రెడిట్ కార్డ్ అకౌంట్ సస్పెండ్ చేయబడుతుంది. మరణం లేదా అశక్తమైన వెంటనే క్రెడిట్ కార్డ్ అకౌంట్‌లో ఉన్న అవుట్‌స్టాండింగ్ మొత్తాలన్నీ వెంటనే బకాయిగా మారినట్లుగా పరిగణించడం జరుగుతుంది, బకాయివున్న మొత్తాలన్నిటినీ చెల్లించవలసిన కార్డ్ సభ్యుని యొక్క బాధ్యతకు భంగం కలగకుండా అమలులో ఉన్న సంబంధిత చట్టాలకు అనుగుణంగా ఈ మొత్తాలను రికవర్ చేసే హక్కు ఎస్ బ్యాంక్‌కి ఉంది.

**8. కార్డ్ పోగొట్టుకొనుట/దొంగిలించబడుట/దుర్వినియోగంచేయబడుట**

▪ప్రాథమిక లేదా ఏదైనా అదనపు క్రెడిట్ కార్డ్ కనిపించకపోయినా, పోగొట్టుకున్నా, దొంగిలించబడినా, ఛిద్రమైనా, అందవలసినప్పుడు అందకపోయినా, కార్డ్ సభ్యుని అనుమతి లేకుండా క్రెడిట్ కార్డ్ ఉపయోగించబడుతోందని అనుమానించినా వెంటనే కార్డ్ సభ్యుడు తప్పకుండా ఈ విషయం మా 24X7 ఎస్ టచ్ కస్టమర్ కేర్ నంబర్‌కు తెలియజేయాలి (పేజీ 9లో పేర్కొన్నట్లుగా)

▪అనధికారిక ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీ ఏదైనా జరిగితే ఆ విషయాన్ని కార్డు సభ్యుడు వెంటనే తప్పకుండా బ్యాంకుకు తెలియజేయాలి. బ్యాంకుకు తెలియజేయడంలో ఎంత ఎక్కువ జాప్యం జరిగితే, బ్యాంకుకు/కార్డు సభ్యునికి నష్టం కలిగే ప్రమాదం అంత ఎక్కువగా ఉంటుంది.

▪ఎ. కస్టమర్‌కి గల పరిమిత బాధ్యత

▪ఈ కింది కేసుల్లో అనధికారిక లావాదేవీల వల్ల కలిగే నష్టానికి కస్టమర్ బాధ్యులవుతారు:

▪చెల్లింపు వివరాలను కస్టమర్ పంచుకోవడం లాంటి అతను చేసిన నిర్లక్ష్యం వల్ల కలిగిన పూర్తి నష్టాన్ని, అనధికారిక లావాదేవీని బ్యాంకుకు తెలియజేసేంత వరకు, కస్టమర్ భరించాలి.

▪అనధికారిక ఎల్క్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీని బ్యాంకు లేదా కస్టమర్ చేయకుండా, సిస్టమ్‌లో ఎక్కడైనా జరిగితే మరియు ఇలాంటి లావాదేవీని బ్యాంకుకు తెలియజేయడంలో కస్టమర్ పరంగా జాప్యం జరిగితే (బ్యాంకు నుంచి కమ్యూనికేషన్‌ని అందుకున్న తరువాత నాలుగు నుంచి ఏడు రోజులు), కస్టమర్ యొక్క ప్రతి లావాదేవీ బాధ్యత లావాదేవీ విలువకు లేదా పట్టిక 1లో పేర్కొన మొత్తానికి, ఏది తక్కువైతే దానికి, పరిమితమవుతుంది.

**పట్టిక 1**

| అకౌంట్ రకం | గరిష్ట బాధ్యత (₹) |
|---|---|
| ₹5 లక్షల వరకు పరిమితి గల క్రెడిట్ కార్డుల | ₹10,000 |
| ₹5 లక్షలకు మించి పరిమితి గల క్రెడిట్ కార్డుల | ₹25,000 |

మూడవ పక్షం ఉల్లంఘన జరిగినప్పడు, లోపం బ్యాంకులో లేదా కస్టమర్‌లో లేకుండా, సిస్టమ్‌లో మరెక్కడైనా ఉన్న చోట, కస్టమర్ యొక్క సమగ్ర బాధ్యత వివరాలు పట్టిక 2లో క్లుప్తంగా ఇవ్వబడ్డాయి:

**పట్టిక 2**
**కస్టమర్ బాధ్యత వివరాలు క్లుప్తంగా**

| కమ్యూనికేషన్ అందిన తేదీ నుంచి మోసపూరిత లావాదేవీని రిపోర్టు చేయడానికి పట్టిన సమయం | కస్టమర్ బాధ్యత (₹) |
|---|---|
| 3 పని దినాల లోపు | బాధ్యత లేదు |
| 4 నుంచి 7 పని దినాల లోపు | లావాదేవీ విలువ లేదా పట్టిక 1లో పేర్కొన్న మొత్తం, ఏది తక్కువైతే అది. |
| 7 పని దినాలకు మించితే | పూర్తి లావాదేవీ విలువ (బ్యాంకు బాధ్యత ఉండదు) |

▪పట్టిక 2లో పేర్కొన్న పని దినాల సంఖ్యను కమ్యూనికేషన్ అందిన తేదీని మినహాయించి కస్టమర్ యొక్క హోమ్ బ్రాంచి యొక్క పని షెడ్యూలు ప్రకారం లెక్కకట్టబడుతుంది.

▪పైన పేర్కొన్న ప్రామాణికతను కార్డుసభ్యుడు నెరవేర్చినందున ఒకవేళ క్రెడిట్ కార్డు పోయినా లేదా దొంగిలించబడినా, దొంగతనాన్ని కార్డు సభ్యుడు పోలీసులకు కూడా రిపోర్టు చేయాలి, ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి మరియు పోలీసు ఫిర్యాదు ఎక్నాలెడ్జ్‌మెంట్ కాపీని బ్యాంకుకు సమర్పించాలి.

▪కార్డ్ సభ్యుని లేదా యాడ్-ఆన్ కార్డ్ సభ్యుని సమ్మతితో కార్డ్ లేదా పిన్ పొందిన ఎవరైనా కార్డ్‌ను దుర్వినియోగం చేస్తే కలిగే నష్టాలన్నిటికీ కార్డ్ సభ్యుడు బాధ్యులవుతారు.

▪కార్డ్ సభ్యుడు మోసపూరితంగా చర్య తీసుకుంటే, నష్టాలన్నిటికీ కార్డ్ సభ్యుడు బాధ్యులవుతారు. సహేతుకమైన జాగ్రత్త తీసుకోకుండా కార్డ్ సభ్యుడు చర్య తీసుకుంటే, కలిగిన నష్టాలన్నిటికీ కార్డ్ సభ్యుడు బాధ్యుడవుతారు.

▪కార్డ్ సభ్యుడిని లేదా ఎవరైనా యాడ్-ఆన్ కార్డ్ సభ్యుడిని సంప్రదించకుండానే, కార్డ్ పోయిన, దొంగిలించబడిన లేదా పిన్ దుర్వినియోగం చేయబడిన విషయం గురించిన సమాచారం దేనినైనా ఎస్ బ్యాంక్ పోలీసులకు లేదా ఇతర సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు.

▪కార్డ్ పోయినట్లుగా రిపోర్ట్ చేయబడితే, ఆ తరువాత కార్డ్ దొరికినప్పటికీ కార్డ్ సభ్యుడు ఎట్టిపరిస్థితుల్లోనూ దాన్ని ఉపయోగించకూడదు. మాగ్నెటిక్ స్ట్రిప్ మరియు ఇఎంవి చిప్ ద్వారా అనేక ముక్కలు చేయడం ద్వారా కార్డ్‌ను ధ్వంసం చేయాలి.

▪క్రెడిట్ కార్డ్‌తో లేదా పిన్‌గా కార్డ్ సభ్యుడు ఉపయోగించుకున్న ఏదైనా నంబర్‌తో ఉపయోగించేందుకు కార్డ్ సభ్యునికి జారీచేయబడిన పిన్ (పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్) కార్డ్ సభ్యునికి మాత్రమే తెలిసివుండాలి. ఇది కార్డ్ సభ్యుడు వ్యక్తిగతంగా ఉపయోగించేందుకు మరియు దీన్ని బదిలీ చేయకూడదు మరియు ఖచ్చితంగా గోప్యమైనది. పిన్‌ని ఏ రూపంలోనూ, ఎక్కడా లేదా మూడవ వ్యక్తి ఉపయోగించడం సాధ్యమయ్యే రీతిలో కూడా రాసిపెట్టుకోకూడదు. పిన్‌ని ఎట్టిపరిస్థితుల్లోనూ లేదా ఏ విధంగానూ, స్వచ్ఛందంగా లేదా ఇతరత్రా, మూడవ పక్షం దేనికీ వెల్లడించకూడదు, ఎస్ బ్యాంక్ సిబ్బందికి గానీ లేదా మర్చంట్ సంస్థకు గానీ వెల్లడించకూడదు. పిన్ విషయంలో కార్డ్ సభ్యుడు రాజీపడిన పక్షంలో ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని సిబ్బంది/ఉద్యోగులు బాధ్యులు కారు లేదా బాధ్యతవహించరు.

## 9. ఫిర్యాదుల పరిష్కారం

మా సర్వీసులతో లేదా ఎస్ బ్యాంక్ యొక్క యాక్సెస్ చానల్స్ ఏవైనా ఇచ్చిన స్పందనతో మీరు సంతృప్తిచెందకపోతే, మీరు మాకు 1800 103 6000కి (టోల్ ఫ్రీ)/022-49350000కి కాల్ చేయవచ్చు లేదా **yesfirstcc@yesbank.in**కి ఈమెయిల్ పంపవచ్చు. ఫిర్యాదును ఉన్నత స్థాయికి తీసుకెళ్ళాలంటే, మీరు మా ప్రిన్సిపల్ నోడల్ అధికారి శ్రీ రతన్ కుమార్ కేశ్‌ని ఎస్ బ్యాంక్ లిమిటెడ్, 22వ అంతస్తు, ఐఎఫ్‌సి, ఎస్ బ్యాంక్ టవర్, ఎల్ఫిన్‌స్టోన్ రోడ్డ్ (వెస్ట్), ముంబయి-400013లో సంప్రదించవచ్చు. ఈమెయిల్:

principal.nodalofficer@yesbank.in లేదా సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్యలో 0124-4619044కి కాల్ చేయవచ్చు.

పైన పేర్కొన్న చానల్స్‌కి మీరు ఫిర్యాదు దాఖలు చేసిన తేదీ నుంచి 1 (ఒకటి) నెల లోపు మీకు స్పందన ఏదీ అందకపోతే, లేదా ఇవ్వబడిన స్పందన మీకు సంతృప్తికలిగించకపోతే, స్వతంత్ర సమీక్ష కోసం మీరు బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్‌కి రాయవచ్చు. బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్ స్కీమ్‌పై వివరాలకు దయచేసి www.rbi.org.inలో ఫిర్యాదుల పరిష్కార వెబ్‌పేజీని సందర్శించండి.

## 10. ముఖ్య రెగ్యులేటరి సమాచారం మరియు వెల్లడింపు

- ఇప్పుడు అమలులో ఉన్న వ్యాపార పద్ధతుల ప్రకారం, క్రెడిట్ కార్డ్(ల)కు సంబంధించిన సమాచారం దేనినైనా కార్డ్ సభ్యునికి తెలియజేయకుండానే ఎప్పటికప్పుడు ఏదైనా క్రెడిట్ బ్యూరోకు (ప్రస్తుతం ఉన్నది లేదా భవిష్యత్తులో రాబోయేది) బ్యాంక్ వెల్లడించవచ్చు.
- కార్డు సభ్యునికి ఉన్న క్రెడిట్ కార్డును కార్డుసభ్యుని అర్హత మరియు బ్యాంకుల నిర్ణయంపై ఆధారపడి అప్‌గ్రేడ్/డౌన్‌గ్రేడ్ చేయవచ్చు. కార్డుసభ్యునికి కేటాయించిన క్రెడిట్ పరిమితిని మార్చడానికి కూడా దీన్ని విస్తరించవచ్చు.
- క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) అనేది ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరును మరియు స్థిరత్వాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఇనిషియేటివ్. ఈ ఇనిషియేటివ్‌లో పాల్గొనే బ్యాంక్‌లు మరియు ఆర్థిక సంస్థలు అన్నీ కస్టమర్ డేటాను సిబిల్‌తో/ఇతర క్రెడిట్ బ్యూరోలతో పంచుకోవలసి ఉంటుంది మరియు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల రెగ్యులేషన్ చట్టం, 2005లోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమాచారాన్ని ఇస్తున్నాయి. అందుచేత కార్డ్ సభ్యుడు క్రెడిట్ కార్డు విషయంలో డిఫాల్ట్ అయితే దానికి సంబంధించిన సమాచారాన్ని సిబిల్‌కి మరియు ఏదైనా ఇతర క్రెడిట్ బ్యూరోకి (ఇప్పుడున్నది లేదా భవిష్యత్తులో రాబోయేది) ఎస్ బ్యాంక్ వెల్లడించవచ్చు. బకాయివున్న కార్డ్ అకౌంట్‌లపై డబ్బు అందిన మీదట డేటాను రిఫ్రెష్/అప్‌డేట్ చేయడం, ఎస్ బ్యాంక్‌కి డబ్బు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు సిబిల్/ఇతర క్రెడిట్ బ్యూరోల్లో ప్రతిబింబిస్తుంది.
- చెల్లని వివాదంగా ఇంతకుముందు ఎస్ బ్యాంక్ స్పష్టం చేసిన లేదా ఎస్ బ్యాక్ నిర్వచించినట్లుగా ఇలాంటి వివాదాలకు కటాఫ్ సమయం తరువాత కార్డ్ సభ్యుడు వివాదం లేవనెత్తితే మరియు/లేదా వివాదం పిన్ లేదా ఒన్ టైమ్ పాస్‌వర్డ్‌ని ఉపయోగించిన లావాదేవీలకు సంబంధించినది అయితే, బిల్లింగ్ వివాదం లేవనెత్తిన సందర్భంలో కూడా అపరాధి కార్డ్ సభ్యుడి గురించి బ్యూరోకు రిపోర్టు చేసే హక్కు ఎస్ బ్యాంక్‌కి ఉంది.
- క్రెడిట్ కార్డ్ ఆపరేషన్‌లకు సంబంధించిన ఏవైనా కార్యకలాపాలను ఎస్ బ్యాంక్ నియమించిన ఏదైనా సర్వీసు ప్రొవైడర్‌కి, అది భారతదేశంలో లేదా విదేశాల్లో ఉన్నా మరియు ఎస్ బ్యాంక్ గ్రూప్ సంస్థ అయినా లేదా తృతీయ పక్షమైనా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) యొక్క వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా అప్పగించడానికి కూడా ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది. నిర్దిష్ట సమ్మతి లేకుండానే క్రెడిట్ కార్డ్ ఆపరేషన్స్‌కి సంబంధించిన ఏవైనా కార్యకలాపాలకు ఇలాంటి సర్వీసు ప్రొవైడర్లకు కార్డ్ సభ్యుల అకౌంట్/దరఖాస్తు వివరాలను ఎస్ బ్యాంక్ ఇవ్వవచ్చు/పంచుకోవచ్చు.
- ఎస్ బ్యాంక్ తన విశేషాధికారం మేరకు, కార్డ్ సభ్యునికి మరియు ఎస్ బ్యాంక్ ప్రతినిధికి మధ్య జరిగిన నిర్దిష్ట సంభాషణలను, అంటే ఫిర్యాదు సంబంధ సంభాషణలు లేదా పేమెంట్స్ రికవరి సంబంధ సంభాషణను లేదా ఎస్ బ్యాంక్ ఉపయుక్తమని భావించిన ఏదైనా ఇతర సంభాషణను రికార్డ్ చేస్తుందని కూడా మేము మీకు తెలియజేస్తున్నాము.
- ఎంపికచేసిన క్రెడిట్ కార్డ్ రకాలకు కార్డుపై కాంప్లిమెంటరీ ఇన్సూరెన్స్ కవర్‌ఉంది. క్రెడిట్ కార్డ్ సెటప్ తేదీ నుంచి పాలసీ కవరేజి ప్రారంభమవుతుంది. నియమ నిబంధనలపై మరింత సమాచారం కోసం, దయచేసి ఎస్ బ్యాంక్ వెబ్‌సైట్ చూడండి.
- తన కార్డ్ సభ్యులకు గణనీయమైన ప్రయోజనాలను కల్పించే వివిధ ప్రత్యేకతలు/ప్రొడక్ట్‌లు/ప్రమోషనల్ ఆఫర్‌లను ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ తెలియజేస్తుంది మరియు ఇలా చేయడానికి తృతీయ పక్ష ఏజెన్సీల సేవలను ఉపయోగించుకోవచ్చు. టెలిఫోన్ కాల్స్/ఎస్ఎంఎస్ ద్వారా ఇలాంటి ప్రయోజనాల గురించి తెలియజేయకూడదని కార్డ్ సభ్యుడు కోరుకుంటే, అతను/ఆమె 'డు నాట్ కాల్' సర్వీసుకు సబ్‌స్క్రైబ్ చేయవచ్చు. 'డు నాట్ కాల్' సర్వీసుకు సబ్‌స్క్రైబ్ చేయడానికి దయచేసి కస్టమర్ సర్వీసుకు కాల్ చేయండి లేదా **www.yesbank.in** సందర్శించండి.
- భారతదేశం వెలుపల మీ ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ లావాదేవీలను ఖచ్చితంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్స్చేంజ్ కంట్రోల్ రెగ్యులేషన్‌లకు మరియు ఫారెన్ ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం, 1999కి అనుగుణంగా చేయాలి. ఎలక్ట్రానిక్/ ఇంటర్నెట్ ట్రేడింగ్ పోర్టల్స్ ద్వారా విదేశీ మారక ద్రవ్యం ట్రేడింగ్ దిశగా ఏ రూపంలోనూ భారతదేశం వెలుపల ప్రత్యక్షంగా/ పరోక్షంగా పేమెంట్స్ సేకరించడం మరియు ఎఫెక్టింగ్/రెమిటింగ్ నిషేధించడమైనదని భారతదేశంలో నివసిస్తున్న కార్డ్ సభ్యునికి తెలియజేయడమైనది మరియు ఇలాంటి లావాదేవీలు చేసినందుకు, కార్డ్ సభ్యుడిపై నో యువర్ కస్టమర్ (కెవైసి) నిబంధనలు/ యాంటీ మనీ లాండరింగ్ (ఎఎంఎల్) ప్రమాణాలకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘనకు బాధ్యులుగా ఉండటమే కాకుండా ఫారెన్ ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్‌ని (ఫెమా) ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించడం వల్ల ఉత్పన్నమైన ఎక్స్చేంజ్ కంట్రోల్ రెగ్యులేషన్‌లను ఉల్లంఘించడం జరిగితే, దానికి ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ సభ్యుడు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది.
- లాటరీ టిక్కెట్‌లు, నిషేధించిన మ్యాగజైన్లు లాంటి నిషిద్ధ వాటిని కొనడానికి, స్వీప్‌స్టేక్స్‌లో పాల్గొనడం, కాల్ బ్యాక్ సర్వీసులకు మరియు/ లేదా విదేశీ మారకద్రవ్యం ఉపసంహరించడానికి అనుమతించని ఐటమ్స్/కార్యకలాపాలకు అంతర్జాతీయ క్రెడిట్ కార్డ్‌లను ఇంటర్నెట్ లేదా ఇతర రూపాల్లో ఉపయోగించడం కుదరదు.

# చార్జీల షెడ్యూలు- ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులు

<table>
<tr><th></th><th colspan="6">ఎస్ ఫస్ట్: ప్రిఫర్డ్/ప్రిఫర్డ్ ఫర్ ఎన్ఆర్ఐ/ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై<br>జారీచేసిన ప్రిఫర్డ్/ఎక్స్‌క్లూజివ్/ఎక్స్‌క్లూజివ్ ఫర్ ఎన్ఆర్ఐ/బిజినెస్</th></tr>
<tr><td>జాయినింగ్ ఫీజు</td><td colspan="6">లేదు</td></tr>
<tr><td>వార్షిక సభ్యత్వ ఫీజు (మొదటి సంవత్సరం మరియు రెన్యువల్)</td><td colspan="6">ప్రిఫర్డ్/ప్రిఫర్డ్ ఫర్ ఎన్ఆర్ఐ/ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీచేసిన ప్రిఫర్డ్: ₹2500/-, ఎక్స్‌క్లూజివ్/ఎక్స్‌క్లూజివ్ ఫర్ ఎన్ఆర్ఐ: ₹10,000/-, బిజినెస్: ₹5000/- + వర్తించినట్లుగా పన్నులు (మొదటి సంవత్సరానికి, ఫీజు మొదటి స్టేట్‌మెంట్‌పై విధించబడుతుంది. ప్రతి రెన్యువల్‌కి, రెన్యువల్ తరువాత మొదటి స్టేట్‌మెంట్‌లో వార్షిక ఫీజు విధించబడుతుంది)</td></tr>
<tr><td>వార్షిక చార్జీల మాఫీకి వ్యయ స్థితి., (రిటైల్ వ్యయ లావాదేవీపై మాత్రమే వర్తిస్తుంది)</td><td colspan="6">వర్తించదు</td></tr>
<tr><td>వడ్డీ లేని వ్యవధి</td><td colspan="6">50 రోజుల వరకు</td></tr>
<tr><td>బకాయివున్న కనీస మొత్తం (ఎంఎడి)</td><td colspan="6">స్టేట్‌మెంట్ ప్రకారం బకాయివున్న మొత్తం సొమ్ములో కనీసం 5% లేదా ₹200, ఏది ఎక్కువైతే అది</td></tr>
<tr><td>నగదు అడ్వాన్స్ పరిమితి</td><td colspan="6">క్రెడిట్ పరిమితిలో 30%</td></tr>
<tr><td>యాడ్-ఆన్ కార్డ్ ఫీజు</td><td colspan="6">జాయినింగ్ ఫీజు లేదు, వార్షిక ఫీజు లేదు (గరిష్టంగా 3 యాడ్-ఆన్ కార్డ్‌ల వరకు జారీచేయవచ్చు)</td></tr>
<tr><td>రివాల్వింగ్ క్రెడిట్‌పై, క్యాష్ అడ్వాన్స్‌పై మరియు/లేదా బకాయివున్న సొమ్ముపై ఫైనాన్స్ చార్జీలు</td><td colspan="6">ఎక్స్‌క్లూజివ్/ఎక్స్‌క్లూజివ్ ఫర్ ఎన్ఆర్ఐ: ఎస్ బ్యాంక్ సేవింగ్స్ లేదా శాలరీ అకౌంట్‌గల వారికి: ప్రతి నెలా 1.20% (అంటే వార్షికంగా 14.40%) ఇతరులకు: ప్రతి నెలా 1.99% (అంటే వార్షికంగా 23.88%).<br>ప్రిఫర్డ్/ప్రిఫర్డ్ ఫర్ ఎన్ఆర్ఐ: ఎస్ బ్యాంక్ సేవింగ్స్ లేదా శాలరీ అకౌంట్‌గల వారికి: ప్రతి నెలా 1.99% (అంటే వార్షికంగా 23.88%) ఇతరులకు: ప్రతి నెలా 2.75% (అంటే వార్షికంగా 33.00%).<br>ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీచేసిన ప్రిఫర్డ్: ప్రతి నెలా 1.79% (అంటే వార్షికంగా 21.48%)<br>బిజినెస్ కార్డులు: ఎస్ బ్యాంక్ కరెంట్/సేవింగ్స్/బిజినెస్ అకౌంట్‌గల వారికి: ప్రతి నెలా 1.99% (అంటే వార్షికంగా 23.88%) ఇతరులకు: ప్రతి నెలా 2.75% (అంటే వార్షికంగా 33.00%).</td></tr>
<tr><td rowspan="2">ఆలస్య చెల్లింపు చార్జీలు (ఎల్‌పిసి)<br>(ఒక్కో స్టేట్‌మెంట్‌కి, స్టేట్‌మెంట్ బ్యాలెన్స్ ప్రకారం)</td><td>స్టేట్‌మెంట్ బ్యాలెన్స్ కోసం</td><td>< ₹100</td><td>₹101-500</td><td>₹501-5,000</td><td>₹5,001-20,000</td><td>>₹20,000</td></tr>
<tr><td>ఎల్‌పిసి</td><td>లేదు</td><td>₹100</td><td>₹400</td><td>₹500</td><td>₹700</td></tr>
<tr><td>ఓవర్‌లిమిట్ ఫీజు</td><td colspan="6">ప్రతి సందర్భానికి ఓవర్‌లిమిట్ మొత్తంలో 2.5% లేదా ₹500, ఏది ఎక్కువైతే అది</td></tr>
<tr><td>బకాయివున్న ఫీజు</td><td colspan="6">ఉపసంహరించుకున్న మొత్తంలో 2.5% లేదా ₹300, ఏది ఎక్కువైతే అది</td></tr>
<tr><td>పేమెంట్ రిటర్న్ చార్జీలు: చెక్కులు/ఆటో పే</td><td colspan="6">₹350 (చెక్కు లేదా ఆటో పే రిటర్న్ ఒక్కొక్క సందర్భానికి)</td></tr>
<tr><td>రివార్డ్ రిడంప్షన్ ఫీజు</td><td colspan="6">ప్రతి రిడంప్షన్ అభ్యర్థనకు ₹100 (ఎక్స్‌క్లూజివ్‌కి మాఫీ చేయబడుతుంది/<br>ఎక్స్‌క్లూజివ్ ఫర్ ఎన్ఆర్ఐ)</td></tr>
<tr><td>భారతదేశంలోని ఫ్యూయల్ స్టేషన్‌లన్నిటిలోనూ ఇంధన సర్‌చార్జ్ మాఫీ (సర్వీసు ట్యాక్స్ మరియు ఇంధన సర్‌చార్జ్‌పై విధించే ఇతర సెస్ ఎత్తేయబడదు)</td><td colspan="6">₹400/- నుంచి ₹5,000/- మధ్య లావాదేవీకి మాత్రమే చెల్లుతుంది.<br>స్టేట్‌మెంట్ చక్రంలో గరిష్ట రీచార్జ్ మాఫీ (ప్రిఫర్డ్/ప్రిఫర్డ్ ఫర్ ఎన్ఆర్ఐ/ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీచేసిన ప్రిఫర్డ్: ₹500/-, ఎక్స్‌క్లూజివ్/ఎక్స్‌క్లూజివ్ ఫర్ ఎన్ఆర్ఐ/బిజినెస్: ₹1,000/-).</td></tr>
<tr><td>పోగొట్టుకున్న, దొంగిలించబడిన లేదా పాడైపోయిన కార్డ్ పునర్‌జారీ</td><td colspan="6">₹100 (ప్రతి పునర్‌జారీకి)</td></tr>
<tr><td>విదేశీ కరెన్సీ కన్వర్షన్ చార్జీలు</td><td colspan="6">1.75%</td></tr>
<tr><td>అవుట్‌స్టేషన్ చెక్కు ప్రాసెసింగ్ ఫీజు</td><td colspan="6">₹25 (ఒక్కొక్క అవుట్‌స్టేషన్ చెక్కుకు)</td></tr>
<tr><td>డూప్లికేట్ స్టేట్‌మెంట్ (6 నెలల కంటే పురాతన స్టేట్‌మెంట్)</td><td colspan="6">ఒక్కొక్క స్టేట్‌మెంట్‌కి ₹100</td></tr>
<tr><td>క్రెడిట్ కార్డ్ పునర్‌చెల్లింపు దిశగా వైబిఎల్ బ్రాంచిల్లో నగదు జమ</td><td colspan="6">₹100 (01/01/2017న లేదా ఆ తరువాత నగదు జమకు చార్జ్ చేయబడుతుంది)</td></tr>
<tr><td>రైల్వే టిక్కెట్‌ల కొనుగోలు లేదా రద్దుపై చార్జీలు</td><td colspan="6">ఐఆర్‌సిటిసి/ఇండియన్ రైల్వేస్ నిర్దేశించినట్లుగా</td></tr>
<tr><td>గూడ్స్ అ్యాండ్ సర్వీస్ ట్యాక్స్ (జిఎస్‌టి)</td><td colspan="6">18% (అన్ని ఫీజులు మరియు చార్జీలపై వర్తిస్తుంది)</td></tr>
</table>

ఎస్ బ్యాంక్

www.yesbank.in


**ఎస్ బ్యాంక్ లిమిటెడ్**

ఒన్ ఇండియా బుల్స్ పార్క్, నం. 14, 3వ మెయిన్ రోడ్డు, అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్, చెన్నై-600058.

24X7 ఎస్ టచ్ కస్టమర్ కేర్ నంబర్లు:

1800 103 6000 (భారతదేశంలో మొబైల్ మరియు ల్యాండ్‌లైన్స్‌కి టోల్ ఫ్రీ)

+91 22 4935 0000 (భారతదేశం వెలుపలి నుంచి కాల్ చేసినప్పుడు)

వెబ్‌సైట్: www.yesbank.in

ఈమెయిల్ చిరునామా: yesfirstcc@yesbank.in